కాంగ్రెస్ పాలనలో..అష్టకష్టాలు

సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



గుడిమల్కాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కవాడిగూడ, మే 1 : కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలకుల వైఫల్యాలతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌కు మద్దతుగా భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో డివిజన్‌లోని బాకారం, బ్యాంక్ ఆఫ్ బరోడా కాలనీ, మహాత్మానగర్, దేవిచౌక్ వీధుల్లో బీఆర్ఎస్ నాయకులతో కలసి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, నీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. హామీలను సైతం నెరవేర్చడం లేదన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిక స్థానాల్లో విజయం సాధిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. పద్మారావు గౌడ్ మచ్చలేని నాయకుడని, రెండు సార్లు కార్పొరేటర్, నాలుగు సార్లు ఎమ్మెల్యే, మంత్రి పదవులకు సైతం వన్నె తెచ్చి ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. కార్యకరమంలో బీఆర్ఎస్ మైనార్టీ కమిటీ నాయకులు షరీఫ్, మహ్మద్ అలీ, రహీం, అక్లక్‌హుస్సేన్, నాయకులు చాంద్‌పాషా, శంకర్ గౌడ్, ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. భోలక్‌పూర్ డివిజన్‌లోని ఇందిరానగర్, గుల్షన్ నగర్‌లో బీఆర్ఎస్ భోలక్‌పూర్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ఇం టింటా తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. జైసింహ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పరిచిన కేసీఆర్‌కు బడుగు, బలహీన వర్గాల మద్దతు ఉన్నదని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు షరీపొద్దీన్, రహీం, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ అలీ, కల్యాణ్, చాంద్ పాషా, జునేద్ బాగ్దాది పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలే గెలిపిస్తాయి

కాచిగూడ : మాజీ సీఎం కేసీఆర్ పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపిస్తాయిని బీఆర్ఎస్ నాయకుడు గోనె ప్రదీప్‌రావు అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేపట్టిన పథకాలతోనే తెలంగాణలో అన్నిరంగాలు అభివృద్ధి చెందాయన్నారు. పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి పద్మారావును గెలిపించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీలను ఓడించి, బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి, కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రవి, ప్రకాశ్‌రావు, రాజు, రాజేశ్, అరుణ్, బాబురావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు గోనె ప్రదీప్‌రావు

నాంపల్లి నియోజకవర్గంలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

మెహిదీపట్నం : లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని బీఆర్ఎస్ గెలిచి తీరుతుందని నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం రెడ్‌హిల్స్, మల్లేపల్లి, అహ్మద్‌నగర్, విజయ్‌నగర్ కాలనీ, మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్ డివిజన్లలో బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి టి .పద్మారావు తరపున పార్టీ నాయకులు, మహిళలు ప్రచారం నిర్వహించారు. రెడ్‌హిల్స్‌లో నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అన్నివర్గాల సంక్షేమం కోసం కృషి చేసిందన్నారు. ప్రచారంలో పార్టీ నాయకులు సంజయ్, యూసుఫ్, ఇక్బాల్, సర్వర్, ప్రదీప్‌కుమార్ అగర్వాల్, శశి, చెన్నబత్ని లక్ష్మీనారాయణ, తిరుమలేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి..పాతనగర యువ నాయకుడు

పాతనగరం.. లాల్‌దర్వాజకు చెందిన యువ నాయకుడు లాల్‌దర్వాజ శ్రీ ఓంకార్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు పంకజ్ షిండే తన అనుచరులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సమక్షంలో తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ పంకజ్ షిండేకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. షిండే మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు ప్రజల్లో చెక్కు చెదరని ఆదరణ ఉందని, మరింత పటిష్ట పర్చేందుకు పాటు పడ్తానని తెలిపారు. స్వల్ప ఓట్లశాతం తేడాతో అధికారం కోల్పోయినా తొలి సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల గుండెల్లో నిలిచాయన్నారు. పార్టీ పూర్వ వైభవానికి పాటు పడ్తామని తెలిపారు.

- అబిడ్స్

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లో బుధవారం రాత్రి సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు బస్తీలలో పాదయాత్ర నిర్వహించారు. తెలంగాణ తొలి సీఎంగా కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి ,ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసే పార్టీ అని మరోసారి రుజువు అయ్యిందని, బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ కోసం ఏమీ చేయలేదని పద్మారావు అన్నారు. ప్రచారంలో పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

భోలక్‌పూర్ ఇందిరానగర్‌లో .. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ

రైల్వే ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు సమకూర్చడమే ధ్యేయమని కాచిగూడ రైల్వేస్టేషన్ డైరెక్టర్ కె.బాలాజీ అన్నారు. కాచిగూడ రైల్వేస్టేషన్ డైరెక్టర్‌గా సంవత్సరం పూర్తైన సందర్భంగా కాచిగూడ సీహెచ్ఐ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బాలాజీని అభినందించి, సన్మానించారు. కార్యక్రమంలో రైల్వేస్టేషన్ మేనేజర్ మీనా, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

- కాచిగూడ

హైదరాబాద్ మెట్రోవాటర్ సీవరేజ్ బోర్డు శారదనగర్ సెక్షన్‌లో మే డే వేడుకలను నిర్వహించారు. సెక్షన్ పరిధిలోని కార్మికులతో కలిసి వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు కె.ఆనంద్‌రెడ్డి పతాక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో శారదానగర్ సెక్షన్ నాయకులు వేణుగోపాల్, కుమార్, కృష్ణ, ఎల్లయ్య, పద్మారావు, నరేశ్, జి.లక్ష్మణ్ పాల్గొన్నారు.

- అబిడ్స్

సిటీబ్యూరో, మే 1, (నమస్తే తెలంగాణ) : తెలంగాణ స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కలమడుగు రాజేందర్ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డంపింగ్ యార్డులో మే డే ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కాట్రావల్ గోపాల్ నాయక్, హంసరాజు, అర్జున్, రమేశ్, రేణుకుమార్, పరుశురాం, మచ్చగిరి, మహానంది, ప్రభాకర్, జగపతి నాయక్, లక్ష్మణ్, రాము పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేట ఆంధ్రాబ్యాంక్ బీఆర్టీయూ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా బుధవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్మికులందరు ఒకే తాటిపై ఉంటూ పోరాటాలు చేసినప్పుడే మనుగడ సాధ్యమన్నారు. కార్యక్రమంలో బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ పద్మ, గెల్వయ్య, చంద్రమోహన్, కార్మికులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట

రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్. ప్రభాకర్ రావుకు బుధవారం నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నబత్ని లక్ష్మీనారాయణ, నాయకులు సంజయ్, రాజిరెడ్డి, మురళీధర్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

మెరుగైన సేవలందించే ఉద్యోగులకు గుర్తింపు

మెరుగైన సేవలందించే ఉద్యోగులకు గుర్తింపు ఉంటుందని బీఎస్ఎన్ఎల్ డీజీఎం విజయ రాఘవన్‌సాయి అన్నారు. బీఎస్ఎన్ఎల్ ముషీరాబాద్ సర్కిల్ కార్యాలయంలో టెలిఫోన్ టెక్నీషియన్‌గా పదవీ విరమణ చేసిన ఎస్సీ, ఎస్టీ సేవ అసిస్టెంట్ సర్కిల్ సెక్రటరీ కే మల్లేశ్ అభినంద సభను బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కె.మల్లేశ్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో ఏజీఎం బాలకృష్ణ, ఏజీఎం(అడ్మిన్) శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, శివనాగేశ్వరి, బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు జె.నర్సింగ్‌రావు, విశ్రాంత ఉద్యోగులు పల్లెర్ల రమేశ్, ఆడం పాల్గొన్నారు.

- చిక్కడపల్లి

ఉగాది పురస్కారాల సందర్భంగా..

జ్యోత్స్న కళాపీఠం ఆధ్వర్యంలో రచయిత్రి శరత్‌జ్యోత్స్న రాణి రచించిన రచనలను ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సమాజ హితానికి ఉపయుక్తంగా నిలిచే చక్కటి రచనలు చేసిన జ్యోత్స్నరాణి బహుముఖ ప్రతిభాశాలి అని కొనియాడారు. కార్యక్రమంలో పోతుకూచి భట్టేశ్వరశర్మ, జూపాక సుభద్ర, రామకృష్ణ, నరసింహాచార్య, నిరూప, సూర్యధనుంజయ్ పాల్గొన్నారు.

- ముషీరాబాద్

వంశీఆర్ట్‌శ థియేటర్స్ స్వర్ణోత్సవాల్లో భాగంగా వారణాసి మాధురి రచించిన కామన్ సెన్స్ గ్రంథ పరిచయ కార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగింది. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. గ్రంథప్రతిని రాధ, వ్యాసకృష్ణ బూరుగుపల్లి దంపతులకు అందచేశారు. వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేతవరపు రాజ్యశ్రీ, కూచి సాయిశంకర్, మీర్‌అబ్దుల్లా, ప్రసాదరావు, రత్నశ్రీ, భారతి, సరస్వతి పాల్గొన్నారు.

- ముషీరాబాద్

సికింద్రాబాద్‌లో చరిత్ర తిరగరాయాలి



సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి సికింద్రాబాద్‌లో చరిత్ర తిరగరాస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గోల్నాక డివిజన్ తిరుమలనగర్, జైస్వాల్ గార్డెన్ ప్రాంతాల్లో ఆ పార్టీ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్ కుమార్‌తో పాటు వందలాది గులాబీ శ్రేణులతో కలసి ఆయన సికింద్రాబాద్ లోకసభ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుకు మద్దతుగా ముమ్మర ప్రచారం నిర్వహించారు.

- గోల్నాక

అంబర్‌పేటకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసింది ఏమిలేదని,ఆయన శాఖలో 75 వేల ఉద్యోగాలున్నాయని, అంబర్‌పేట ప్రజలకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆరోపించారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా రత్నానగర్, సత్యానగర్ ల్లో ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మేడి ప్రసాద్ పాల్గొన్నారు.

- అంబర్‌పేట

రైలు ఢీకొని మృతి

కాచిగూడ, మే 1: పట్టాలు దాటుతుండగా గోరక్‌పూర్ రైలు ఢీకొని గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ చిమ్నా నాయక్ కథనం ప్రకారం.. సుమారు 45 ఏండ్ల వయసున్న ఓ గుర్తు తెలియని ఓ వ్యక్తి బుధవారం డబీర్‌పుర– మలక్‌పేట రైల్వేస్టేషన్ మధ్య పట్టాలు దాటుతుండగా.. అదే సమయంలో వచ్చిన గోరక్‌పూర్ రైలు ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడి ఒంటిపై బుడిద రంగు టీ షర్ట్, సిమెంట్ రంగు ప్యాంట్ ఉన్నదని, ఎత్తు 5.5 అడుగులు ఉంటాడని పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే 8712568495కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

ఘనంగా మే డే

కాచిగూడ, మే 1: బీడీఎల్ తెలంగాణ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు వి.దానకర్ణాచారి మే డే సందర్భంగా యూనియన్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కె.సురేందర్, కోశాధికారి శ్రీధర్ పాల్గొన్నారు. బర్కత్‌పుర ఆర్టీసీ డిపో సెక్రటరీ జి.ముత్యాలు ఆధ్వర్యంలో డిపో ఆవరణంలో జెండా ఆవిష్కరించారు. ఆర్టీసీ డిపో నాయకులు సాయిబాబా, రాంచందర్ పాల్గొన్నారు.

చిక్కడపల్లి : వీఎస్టీ యూనియన్ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి.శ్రీనివాస్ రెడ్డి కార్మికులను సన్మానించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐలీ ప్రభాకర్ పాల్గొన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో సీపీఐ ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి,ట్రేడ్ యూనియన్ నాయకుడు బి.వెంకట్‌స్వామి గౌడ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, పార్క్ మాజీ ఉపాధ్యక్షుడు సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : మే డేను గౌలిగూడలోని హైదరాబాద్ డిపో–1లో ఘనంగా నిర్వహించారు. డిపో–1 వెల్ఫేర్ కమిటీ సభ్యులు వెంకన్న, కృష్ణయ్యలు పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పరుశురాములు ఏడీసీ హమీద్, హెడ్ కానిస్టేబుల్ కుమార్, ఎస్డీఐ వెంకటయ్య, గ్యారేజ్ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

మెహిదీపట్నం : కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ ఏరియా దవాఖానలో మే డే సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా, ఆర్ఎంఓ శ్రీనివాస్ రావు, కార్మిక సంఘం నాయకులు విష్ణు పతాకాన్ని ఎగుర వేశారు.

పాతనగరం అభివృద్ధిని విస్మరించారు

జాంబాగ్ డివిజన్ పరిధిలో ప్రచారం చేస్తున్న హైదరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్, శాంతిదేవి

అబిడ్స్, మే 1 : పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో నాలుగు నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పాతనగరం అభివృద్ధికి నిధులు విడుదల చేయలేదని హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జాంబాగ్ డివిజన్ పరిధిలోని స్వామి దయానందనగర్, ఓం నగర్, భరత్ నగర్, శాంతి నగర్, అంబేద్కర్ నగర్ బస్తీలలో ప్రచారం చేశారు. గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాతనగరానికి చెందిన ప్రజలకు ఎంతో లబ్ది చేకూరిందని, ఆయా పథకాలు తన గెలుపుకు దోహద పడ్తాయన్నారు. మతం పేరుతో ఓట్లు అడిగే పార్టీలకు ప్రజలు ఈ ఎన్నికలలో గుణపాఠం చెప్పి అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

మజ్లిస్ పార్టీ పాతబస్తీలో 40 ఏండ్లుగా ప్రాతినిధ్యం వహిస్తూ అభివృద్ధి చేపట్టలేదన్నారు. గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు మహిళలు మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్.వి.మహేందర్ కుమార్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు శాంతి దేవి, శ్రీనివాస్ గౌడ్, పి నరేందర్ యాదవ్, రామరాజు, మేగ్యా నాయక్ పాల్గొన్నారు.

సేవలే.. నిలిచి ఉంటాయి

విధి నిర్వహణలో చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచి ఉంటాయని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) ఆర్.రోహిణి అన్నారు. టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం భాస్కర్ ఆధ్వర్యంలో ఆడిటర్ తఖీ అలీ పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఈవో తఖీ అలీని సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జూ పల్లి నర్సింగ్‌రావు, టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అసోసియేట్ అధ్యక్షుడు డేవిడ్, కోశాధికారి ప్రేమ్, సంయుక్త కార్యదర్శి జయంతి రెడ్డి, ఈసీ ముజాహిద్, డీఈవో యూనిట్ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

నైపుణ్యాలు పెంపొందించేందుకు..

అబిడ్స్, మే 1 : విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే కోర్సులను తెలంగాణ ఉన్నత విద్యా మండలి రూపకల్పన చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన సర్దార్ పటేల్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ఇండస్ట్రియల్‌కు సంబంధించిన కోర్సులను కూడా రూపకల్పన చేశామని, కోర్సులన్నీ సర్దార్ పటేల్ కళాశాలలో ఉండడం అభినందనీయమన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఉస్మానియా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ టీవీ గోపాలచారి మాట్లాడుతూ.. ఎగ్జిబిషన్ సొసైటీ పరిధిలో ఉన్న విద్యా సంస్థలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కళాశాల ప్రధాన కార్యదర్శి బి.సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందుంటామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.హేమలత కళాశాల, విద్యార్థుల ప్రగతి నివేదికను వివరించారు. కార్యక్రమంలో కళాశాల గౌరవాధ్యక్షుడు డాక్టర్ రాజేందర్, ఉపాధ్యక్షులు టి.పి. కృష్ణ, కోశాధికారి సూరజ్ సింగ్, గవర్నింగ్ బాడీ మెంబర్స్, పరిపాలన అధికారి డి. రాహుల్ యాదవ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ముదిగొండ అమరనాథ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్‌లను ప్రదానం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి

తన తల్లిదండ్రుల కోరిక మేరకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ అన్నారు బుధవారం ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలో అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 700 మంది రోగి సహాయలకు అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో అసద్ అన్వర్ మెమోరి యల్ ట్రస్ట్ కోశాధికారి సయ్యద్ అసదుద్దీన్ హుస్సేనీ, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అసోసి యేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్, సభ్యులు బి.శంకర్,శ్రీధర్ నాయుడు, దవాఖాన యూనిట్ కార్యదర్శి చంద్రశేఖర్, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మానీ,మహ్మద్ అబ్దుల్ వహీద్ , ముస్తఫా షరీఫ్,హబీబ్ చావూష్ మహమ్మద్ అబ్దుల్ ముస్తఫా పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్